# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 27 ఏప్రిల్, 2024 | పేజీలు : 04




వివరాలు మెయిన్‌లో...

## సైరన్‌లు అమరిస్తే చర్యలు ఖాయం

## కొడుకును రోకలిబండతో కొట్టి చంపిన తండ్రి

ప్రజాపక్షం/**కొత్తపల్లి** : కన్న కొడుకును రోకలిబండతో తలపై కొట్టి చంపి తండ్రి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన పెరుమాళ్ల శివసాయి (21) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వారం రోజుల క్రితం ఇంట్లో శుభకార్యానికి వచ్చిన శివసాయిని కన్న తండ్రి పెరుమాండ్ల శ్రీనివాస్ శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కళ్లల్లో కారంపడి చల్లి, రోకలి బండతో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## పక్కాగా పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ : కలెక్టర్

### పర్యవేక్షించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు




ప్రజాపక్షం/**కరీంనగర్ ప్రతినిధి** : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ పక్కాగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్వహించారు. ఈ ప్రక్రియను కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల సాధారణ, పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షించారు. సాఫ్ట్‌వేర్ పనితీరు, పోలింగ్ సిబ్బంది అలాట్‌మెంట్ వివరాలను టెక్నికల్ మేనేజర్‌ను పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందిని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారని వివరంగా తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని సెకండ్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేశామని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపిఓలను మొత్తం 5066 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అలాట్ చేశామని చెప్పారు. వీరికి ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధ్యతాయుతంగా అధికారులు విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్‌వో పవన్ కుమార్, సిపివో కొమురయ్య, డిఐవో శివరాములుతో, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీకి తరలిరండి

ప్రజాపక్షం/**ముత్తారం** : ఐటీ పరిశ్రమలు శాఖ దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు బ్రిడ్జి గార్డర్లు ఇటీవలే కూలిపోగ కూలిపోయిన వంతెనను పరిశీలించేందుకు వస్తున్న సందర్భంగా మచ్చుపేట గ్రామం నుండి నిర్వహించే బైక్ ర్యాలీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కోరారు.

## నేత కార్మికుల ఆత్మహత్యలపై బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు శవ రాజకీయాలు




6 లో

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలి



అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజాపక్షం/**పెద్దపల్లి రూరల్** : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి, కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ విస్తరణ అధికారులతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రైతులు దానికి అనుగుణంగా 17 శాతం తేమ లోపల, చెత్త, తాళ్ళు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్‌లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు సంఘాల నాయకులు



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలం కౌఠ(బి) గ్రామానికి చెందిన ఎస్సీ, బిసి సంఘాల నాయకులు సుమారు 50 మంది శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడె గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి నాయకుడు ఆడె గజేందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ సంఘ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని తెలిపారు. గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో ఎస్సీ యువకులు దాసరి గంగాధర్, సింగారపు రాష్ట్ర పాల్ సాయన్న, ప్రభాకర్, బిసి యువకులు గాజుల సురేందర్,సున్నపు శీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విరిగిపడిన స్తంభాలు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్‌కె 6 కొత్త రోడ్డులో గల పోచమ్మ గుడి సమీపంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా పెద్ద వేప చెట్టు కరెంటు స్తంభం పై పడటంతో ఆ దాటికి నాలుగు విద్యుత్ స్తంభాలు ఇండ్లు, రోడ్ల పైన విరిగిపడ్డాయి. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మహిళ సాధికారత ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలు నిర్మూలన బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి అవగాహన చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి. ఈసందర్భంగా సూపర్వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలకు సరైన వయసు వచ్చేవరకు పెళ్లి చేయకూడదని ఉన్నత చదువులు చదివించాలని మహిళా సాధికారత గురించి సఖీ,చైల్డ్ సర్వీసెస్ గురించి మహిళా హక్కుల గురించి లింగ వివక్షత లింగ సమానత్వం మహిళలు గర్భిణీ స్త్రీలు,ప్రభుత్వ దావకానలో కానుపులు చేసుకోవాలని బాలింతలు,కిశోర బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి,మౌనిక,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలకు కరీంనగర్‌లో ఓటేసే పరిస్థితి లేదు



ఎంఎల్ఏ గంగుల కమలాకర్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాక, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో తనను 20 సంవత్సరాలుగా ఆదరిస్తున్నారని, ఒకసారి కౌన్సిలర్‌గా, మరోసారి కార్పోరేటర్‌గా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ నాయకులు, కార్యకర్తలు తనకు అండగా నిలిచారని గుర్తు చేశారు. పార్లమెంటులో ప్రశ్నించే గొంతు ఉండాలని, ఈ పార్లమెంటు ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవని అన్నారు. వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఎమ్మెల్యేగా తాను ఎంపిగా వినోద్ కుమార కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకువచ్చి కరీంనగర్ ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకువచ్చి కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, ఎంపిపిలు తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలతమహేష్, తోట తిరుపతి, కరీంనగర్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి మధు, కో ఆప్షన్ సభ్యుడు సాబీర్ పాషా, వైస్ ఎంపిపి తిరుపతి, సంపత్‌రావులు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో 138వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28 న ఆదివారం సాయంత్రం 5 గంటలకు నస్పూర్ లోని మనోరంజన్ సముదాయంలో జరిగే జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు కె. వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా అన్నారు. ఈ మేరకు నాయకులు శుక్రవారం అన్ని గనుల పైన ద్వార సమావేశాలను ఏర్పాటు చేసి కార్మికులకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చికాగో అమరవీరులు తమ ప్రాణాలను అర్పించి 8 గంటల పని దినాన్ని సాధించారని, వారి స్ఫూర్తితో సింగరేణి కార్మికులు భవిష్యత్తులో నూతన అండర్ గ్రౌండ్ గనులను ఏర్పాటుకై, సొంత ఇంటి పథకం అమలు కొరకు, ఐటి మినహాయింపుల హక్కుల సాధనకై కార్మికులంతా ఐక్యమత్యంగా పోరాడాలని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్‌లు హాజరై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. గుర్తింపు కార్మిక సంఘంగా భవిష్యత్ పోరాటాలను, కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. కార్మిక సోదరులు అధిక సంఖ్యలో హాజరై జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఫిట్ కార్యదర్శిలు మురళి చౌదరి, బీర రవీందర్, గునిగంటి నర్సింగరావు, దాడీ రాజయ్య, సంఘం సదానందం, అఫ్రోజ్ ఖాన్, మోతే లచ్చయ్య, ఆకుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ఉపాధి కూలీలకు అవగాహన



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఉపాధి హామీ కూలీలకు బాల్య వివాహాలు, ఆర్థిక అక్షరాస్యత పైన మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రాణి అవగాహన నిర్వహించారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని చిల్లెట్టిగూడ గ్రామంలో మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన సదస్సును నిర్వహించి మహిళలకు, పురుషులకు మహిళ సాధికారతతో పాటు భేటీ బచావో భేటీ పడవో పై క్లుప్తంగా వివరించారు. మహిళ సాధికారత కేంద్రం అవశ్యకత, బాల్య వివాహల పట్ల అందరికి అవగాహన ఉండాలని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలని, వయసు నిండకముందు వివాహం చేసినట్లయితే వారు శిక్షార్హులు అవుతారని, బాల్య వివాహాలను ఎవ్వరు కూడా ప్రోత్సహించ కూడదని, ఎక్కడైనా బాల వివాహాలు జరిగితే 1098 నెంబర్ కి ఫోన్ చేసి చెప్పాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతుందన్నారు. మహిళలు పని చేసే చోట లైంగిక వేదింపులు, గృహ హింసకి గురైనట్లయితే 181 నెంబర్ కి ఫోన్ చేయవచ్చని, ఆడపిల్లలను చదువుతో పాటు అన్ని రంగాల్లో అబ్బాయిలతో సమానంగా పెంచాలని తల్లి దండ్రులకు సూచించారు. అదేవిధంగా 10 సంవత్సరాల లోపు ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృది యోజన పథకం చాలా ఉపయోగ పడుతుందని, సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన అంటే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడదెబ్బ తగిలితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఉపాధి కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ రాజేశ్వరి, ఫైనాన్సియల్ లిటరసీ సాగర్, గ్రామ కార్యదర్శి సుమలత, పోస్ట్ మెట్రిక్ బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి మధుకర్, కూలీలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆర్‌టిసిలో పనిచేసే ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ సోలె మాన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ ఆర్‌టిసి డిపో ఆవరణలో నిర్వహించిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2.0 కార్యక్రమాన్ని డిపో మేనేజర్ విశ్వనాథ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ ఆసిఫాబాద్ ఆర్‌టిసి డిపోలో పనిచేస్తున్న 331 మంది ఉద్యోగులతో పాటు 57 మంది హైర్ బస్సు డ్రైవర్ల ఆరోగ్యం పరీక్షల నిమిత్తం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. డిపోలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఆరోగ్యం మే మహాభాగ్యమని, ఉద్యోగుల ఆరోగ్యం విషయంలో సంస్థ ఏమాత్రం నిర్లక్ష్యం, ఆలసత్వం వహించదని వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు, ఉప పర్యవేక్షకుడు, డిపో హెల్త్ వాలంటరీలు శ్రావణ్ పాల్గొన్నారు .

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం / నస్పూర్ :** నస్పూర్ మున్సిపల్ పరిధికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గోపన్న, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గూడెం ఆలయం ఎండోమెంట్ డైరెక్టర్ భూపతి మధుకర్, లక్ష్మీ గణపతి ఆలయ అధ్యక్షులు రఘుపతి రావు, మున్నూరు కాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగల శేఖర్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు మల్లేష్ లు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ ఫలితాలు ప్రజలందరికీ అందుతాయని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎంఎల్‌సి పురాణం సతీష్, మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపిక

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28 ఆదివారం రోజున జిల్లా స్థాయిలో సబ్ జూనియర్, జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపిక జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్లెత్తుల రాజేంద్రపాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీలలో ఎంపికైన వారు మంచిర్యాల జిల్లా ప్రీమియర్ లీగ్ కాబట్టి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన కబడ్డీ క్రీడాకారులు పిఇటి సదానందం కు ఆధార్ కార్డుతో వంద రూపాయల ప్రవేశ రుసూం చెల్లించాలని ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ బండి తిరుపతి, ఉపేందర్ తెలిపారు. మరింత సమాచారం కొరకు సెల్ నెంబర్ 9849124856 ను సంప్రదించాలన్నారు.

## ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



**ప్రజాపక్షం/దండేపల్లి :** పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని మంచిర్యాల మాజీ శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం దండేపల్లి మండలంలోని ధర్మారావుపేట, పెద్దపేట, గుడిరేవు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాటం చేస్తుందని, ఇచ్చిన హామీలను వంద రోజుల్లో నెరవేర్చుతామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ప్రచారానికి వస్తే నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపిపి పసర్తి అనిల్, నాయకులు జాడి ఇసాకర్, నక్క తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పి.హెచ్.సి సూపర్ వైజర్ మృతి



**ప్రజాపక్షం/బైంసా :** మండలంలోని మహాగాం పి.హెచ్.సి సూపర్ వైజర్ డాక్టర్ సోమనాథ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం ఉదయం బైంసా పట్టణంలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.

## ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని సంతోష్ నగర్(వాసవినగర్) కాలనీలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటేల్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బాలాజీ సూత్రావే శంకర్ గోపి సాదుల కృష్ణ దాస్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## మేడేను కార్మిక వర్గం విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/రామగిరి :** 138వ మేడేను సింగరేణి కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఆర్జీ 3 ఓసిపి వన్ సిహెచ్పీ లో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేడే పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం కార్మికులతోమాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ ప్రైవేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేస్తూ కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాలు తీసుకువచ్చి శ్రమదోపిడి కి కార్మికులను గురి చేస్తున్నారని గత 16 సంవత్సరాలుగా కార్మిక వర్గానికి వేతనాలు పెంచకపోగా మార్కెట్లో కార్మిక కుటుంబాలు కొనే పరిస్థితి లేనట్టుగా నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం జరుగుతుందనికాబట్టి కార్మిక వర్గం ప్రభుత్వాల వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ సత్తి, సమ్మయ్య, మురళి, దుర్గయ్య పాల్గొన్నారు.

## సెక్యులర్ రైటర్స్ ఫోరం కరపత్రం ఆవిష్కరణ...



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం వారు నిర్వహిస్తున్న ॥లౌకిక విలువలుసాహిత్యం॥ అన్న అంశంపై తెలంగాణ రాష్ట్ర స్థాయి సదస్సు వరంగల్ లో 28 ఏప్రిల్ 2024 ఆదివారం సెనేట్ హాల్, కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇవాళ ఉదయం డాక్టర్ దామెర రాములు సాహితి క్షేత్రంలో కరపత్రాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెరవే గౌరవాధ్యక్షులు డా. దామెర రాములు మాట్లాడుతూ లౌకిక సామాజిక రాజ్యాంగ రక్షణ కోసం కవులు, కళాకారులు, మేధావులు సమూహ గానం చేస్తున్నారన్నారు. అదే విధంగా శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం కోసం,దేశ ప్రగతి కోసం కవులు రచయితలు ముందుకు నడవాలని అన్నారు. తెరవే నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హనుమంతు, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ కవి, ఉపాధ్యక్షులు అంబటి నారాయణ,ముఖ్య సలహాదారుడు పత్తి శివప్రసాద్, ఈసీ సభ్యులు కామారపు జగదీశ్వర్, కవులు, రచయితలు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డల పెళ్లికి ఆర్థికసహాయం



**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరి మండలంలో కల్వచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కంది సారయ్య నాగమణి కూతురు హర్షిత వివాహం మరియు ఇరుగురాళ్ల రాజేశ్వర్ శంకర్ కూతురు లక్ష్మి వివాహం వేర్వేరుగా కల్వచర్లలో శుక్రవారం జరుగుతుండగా వారి యొక్క ఆర్థిక పరిస్థితిని మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొలుమూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి లైన్స్ క్లబ్ మెంబర్ తో మాట్లాడి వారి సహకారంతో ఇద్దరి ఆడబిడ్డల పెళ్ళికి 5500 మరియు పట్టుచీర వేరువేరుగా అందించడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడు సహాయం చేయడంలో ముందుంటుందని తెలుపుతూ దాతలు స్పందించినట్లయితే మరింత మందికి సహాయం చేసేలా చర్యలు తీసుకుంటామని దాతలు ఎవరైనా ఉన్నట్లయితే లైన్స్ క్లబ్ ని సంప్రదించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అలాగే విషయం చెప్పగానే ఆడబిడ్డల పెండ్లికి సాయం చేసిన లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ శర్మ్య మారుతి యాదవ్ 2పట్టు చీరలు మరియు గంట వెంకట రమణారెడ్డి 2000, రమ్య శ్రీధర్ రెడ్డి 2000 ,మొలుమూరి శ్రీనివాస్ 1000,పున్నం మధుకర్ రెడ్డి1000, అబ్బు కేశవరెడ్డి 1000, సురేష్ బాబు 1000, సత్య రెడ్డి 1000, దొడ్డ శ్రీనివాస్ 1000 ,కాటం సత్యం 500, సత్యనారాయణ టీచర్ 500 లకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పెళ్లికిఆర్థిక సాయం అందజేసిన లైన్స్ క్లబ్ సెంటర్సరీ కాలనీ కి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్యమారుతి యాదవ్,దొడ్డ శ్రీనివాస్,శీగల శ్రీధర్, దొంతుల సురేష్,కంది సతీష్, కంది రమేష్, దొడ్డి పాటి సారయ్య,ఇరుగురాల సంతోష్ లు పాల్గొన్నారు.

## వాహనాలకు రక్షణ కల్పిస్తే తనపై అసత్యపు ఆరోపణలు చేస్తారా



**ప్రజాపక్షం/ముత్తారం :** గత వర్షాకాలంలో వర్షాలు భారీగా కురవడంతో వరద నీరు ఉప్పొంగిపోయి మానేరు ఒడ్డున ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వాహనాలు వరద ఉధృతికి కొట్టుకుపోతాయని అందుబాటులో ఉన్న తమకు సమాచారం అందిస్తే వాహనాలకు రక్షణ కల్పించేందుకు తమ ఇంటి ఆవరణలో వాహనాలను పెట్టుకోవడం తప్పా అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. గురువారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను బ్రిడ్జి కాంట్రాక్టర్ వద్ద కమిషన్లు తీసుకున్నానని ఆరోపణలు చేయడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకంలో మొట్టమొదటి లిస్టులో కోట్ల ఆస్తులు ఉన్నా మీ పేరు రావడం గత బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనకు నిదర్శమని అన్నారు. అంతేగాక చెరువు భూమిని అక్రమంగా ఆక్రమించి, రైతుల పంట పొలాలు పండకుండా పొట్ట కొట్టింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత మీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మి షన్ భగీరథ నీరుని పొలం నుంచి వెళ్తుంటే ఎయిర్ వాల్ ధ్వంసం చేసి తాగునీటిని పంట పొలాలకు పట్టించింది నీవు కాదా ప్రశ్నించారు.ఎదుటి వారిని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

## భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను తాగుడుకు బానిసై ఆమెను రోకలిబండతో కొట్టి హత్య చేసిన నేరంలో నిందితుడు భర్తకు జీవిత ఖైదుతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి బి.ప్రతిమ శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీముని మండలం వాడ్ల గ్రామానికి చెందిన దోకా బక్కయ్య కూతురు వసంతను మహారాష్ట్రకు చెందిన వ్యక్తితో వివాహం జరిపారు. ఏడాదిన్నర తర్వాత బక్కయ్య ఇంటిముందు గల మహమ్మద్ సాబీర్ (30) వసంతతో ఉన్న పరిచయంతో ఆమెకు మాయమాటలు చెప్పి తీసుకుని వెళ్లి వివాహం చేసుకున్నాడు. ఈ సంఘటన తర్వాత బక్కయ్య తన కుటుంబంతో సహ బతుకుదెరువు కోసం చొప్పదండి మండలం మంగళపల్లికి వచ్చి జీవిస్తున్నాడు. వసంతకు ఆర్థిక ఇబ్బందులు రావడంతో కుటుంబంతో సహా తండ్రి వద్దకు వచ్చి వారితో కలిసి జీవిస్తోంది. వసంత భర్త సాబీర్ తాగుడుకు బానిసై 2017 అక్టోబర్ 13న రాత్రి తాగి వచ్చి భార్యతో గొడవపడి ఆమెను రోకలిబండతో తీవ్రంగా గాయపరచడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది.

ఈ సంఘటనపై బక్కయ్య చొప్పదండి పోలీసులకు ఫిర్యాదు చేయగా చొప్పదండి పోలీసులు సాబీర్పై హత్యానేరం కేసు నమోదు చేయగా అప్పటి సిఐ లక్ష్మి బాబు కేసు దర్యాప్తు జరిపి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయమూరి వెంకటేశ్వర్లు కోర్టులో ప్రవేశపెట్టి వాదించారు. ఈ కేసులో సిడివోగా కె.మధుసూదన్ వ్యవహరించారు. సాక్ష్యాదారాలు పరిశీలించిన జడ్జి నిందితుడు సాబీర్కు జీవితఖైదుతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## బిఆర్ఎస్పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యవర్గంతో పాటు, పార్టీ మండల గ్రామ టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యక్రమానికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పార్టీ తరఫున ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని, ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, గ్రామాల్లో పార్టీ జెండా ఎగరవేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ 27, 2001 నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం.. పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని పెద్దపల్లి జిల్లా తెలంగాణ భవన్లో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా. పార్టీ జెండాను రేపు శనివారం ఉదయం 9 గంటలకు ఆవిష్కరణ చేయడం జరుగుతుంది కాబట్టి సకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కూడా రావాలని విజ్ఞప్తి చేశారు.

## సైనికుల్లా కష్టపడి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిని గెలిపించుకుందాం



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో కాంగ్రెస్ కార్యాలయంలో బూత్ స్థాయి సమావేశంలో నాయకులు,కార్యకర్తలు సైనికుల్ల కష్టపడి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించుకుందామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనందరావు పాటిల్,మాజీ జెడ్పిటిసి సూర్య కాంత్ రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ సమావేశంలో మండల నాయకులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి కార్యకర్త ప్రణాళికతో కేంద్ర ప్రభుత్వమ్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను తెలియజేయాలన్నారు.బూత్ కమిటీ మెంబర్లు బాధ్యతగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామ్ కుమార్,ప్రసాద్ పాటిల్,అమేందర్ రెడ్డి,పిసిఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి,సంజీవరెడ్డి,దుప్పే గణేష్,ప్రవీణ్ కుమార్,సదాశివ్,కో ఆప్షన్ సభ్యులు గజానంద్,శ్రీనివాస్ రెడ్డి,సతీష్,రాజేందర్,సాహెబ్ రావ్,హరిష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** ఓటు వజ్రాయుధం అని స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కళాకారుడు కొండ్ర వెంకన్న గౌడ్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు హక్కుపై ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు పై కళాకారులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాకారుడు పాటల రూపంలో ఓటు హక్కు వినియోగం పై పలు గేయాలు పాడుతూ గ్రామస్తులను ఉత్తేజపరిచారు.అనంతరం కొండ్ర వెంకన్న గౌడ్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఓటును ప్రతి భారతీయ పౌరుడు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఓటును వేసుకోవాలన్నారు. ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సయ్య, పద్మ, కొండ్ర వెంకన్న గౌడ్, శంకర్ గౌడ్, రాజయ్య, రమ, రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యలపై మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్ కుమార్ స్పందించారు. ఈ మేరకు శుక్రవారం పారుపల్లి గ్రామాన్ని సందర్శించారు. మంచినీటి సరఫరాపై గ్రామంలోని పలు వీధులు తిరుగుతూ తాగునీటిని పరిశీలించారు. గతంలో గ్రామ పంచాయతీకి సంబంధించి మూడు మోటార్ల ద్వారా మానేరు నుంచి నీరు సరఫరా జరిగేవని, రెండు మోటార్ల ద్వారా నీటి సరఫరాలో నీరు అడుగంటడంతో సరఫరా జరగడం లేదని, ప్రస్తుతం ఒకటే మోటార్ నడుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ పారుపల్లి గ్రామం చివరిది కావడంతో మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు గ్రామంలోని ట్యాంక్ కి అందడం లేదని అన్నారు. గ్రామంలోని ఒక రైతుకు సంబంధించిన మోటార్ ద్వారా గ్రామంలోని ట్యాంక్ వేసవి దృష్ట్యా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## శేఖర్‌పై రౌడీషీట్ ఓపెన్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ విద్యారణ్యపురికి చెందిన లంక శేఖర్ (52)పై శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఓపెన్ చేశామని ఇన్స్‌పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్ తెలిపారు. ఇటీవల వరుస నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగ జేస్తూ ప్రజల శాంతికి భంగం కలిగించడమే కాకుండా బెదిరింపులకు గురిచేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నాడని రూరల్ ఇన్స్‌పెక్టర్ ప్రదీప్ కుమార్ ప్రతిపాదన మేరకు కరీంనగర్ రూరల్ ఏసిపి అనుమతించగా రౌడీషీట్ ఓపెన్ చేసి అతని కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇప్పటి వరకు నాలుగు కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

## కులబహిష్కరణ నేరమే...

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఎవరైన కులబహిష్కరణకు గురైన వారు,అంటరానితనం,ఎవ్వరితో మాట్లాడనివ్వకపోడం,జరిమానాలు కట్టాలని పురమాయించడం లాంటివి సాంఘిక దురాచారం క్రిందకు వస్తుందని వారిపై చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిబంధనలు బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీసుల దృష్టికి తీసుకువస్తే కుల సంఘాల పెద్దమనుషులపై చర్యలు తప్పవన్నారు.కార్యక్రయంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## వడదెబ్బ నివారణ మందు పంపిణీ

ప్రజాపక్షం/రామగిరి : లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు ఉచిత హోమియో మందు పంపిణీ శుక్రవారం కమాన్పూర్ లో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణకు హోమియో మందు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ హోమియో మందును గోదావరిఖని లోని రమేష్ బాబు హోమియో డాక్టర్ గారి సౌజన్యంతో అందించడం జరిగింది.వడ దెబ్బ తగలకుండా నివారణ లాగా ఇప్పుడు ఒకసారి వేసుకున్నట్లయితే నెల రోజుల వరకు రక్షింపబడతారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సానా రామకృష్ణారెడ్డి కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోదవరపు లింగ మూర్తి , వార్డ్ మెంబర్ గసికంటి అజయ్ పాల్గొన్నారు. వడదెబ్బ నివారణకు హోమియో మందు పంపిణీ చేసినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్ పాల్గొని అభినందించారు.

## పిల్లలు వయసు తగ్గ బరువు ఉండేలా చూడాలి

ప్రజాపక్షం/కొత్తపల్లి : పిల్లలు వయస్సుకు తగ్గ బరువు ఉండాలని డిడబ్ల్యూఓ సరస్వతి అన్నారు. కరీంనగర్ మండలంలోని చెర్లబూత్కూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. చిన్నరుల రక్తహీనత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమస్యలకు టోల్‌ఫ్రీ నెంబర్ 181ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి తిరుపతి గౌడ్, డిసిపిఓ శాంతి, సిడిపివో లక్ష్మీ నారాయణ, ప్రధానోపాధ్యాయురాలు భారతి, సూపర్‌వైజర్ నిర్మల, పిహెచ్ ఎన్ విమల, రోమిల, పోషణ్ అభియాన్ సతీష్, ఎఎన్ఎం రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, భాగ్య తదితరులున్నారు.

## ఎంపిగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి



ప్రజాపక్షం/ధర్మపురి : త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోనిలిచిన మాజీ మంత్రి, ధర్మపురి మాజీ ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఆరెపల్లి గ్రామంలోని శివాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపించిన నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి నాయకులు ఓటును అభ్యర్థించారు. గత ప్రభుత్వం హాయాంలో కొప్పుల ఈశ్వర్ చేసిన పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపిగా ఈశ్వర్‌ను ఆశీర్వదించాల్సిందిగా అభ్యర్థించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ డా. ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి ఏఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్, వైస్ ఎంపిపి గడ్డం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రైతు నాయకులు సొల్ల భీమయ్య, పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శేఖర్, ఎంపిటిసి సభ్యులు కుంబాల రవిత రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పినక తిరుపతి, గడ్డం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని,భవిష్యత్తు లభిస్తుందని లేనట్లయితే ఆందోళనకరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రముఖ న్యాయవాది సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నిర్మల్ మండలం మూటపూర్,లక్ష్మణచాంద మండలం వడ్యాల్ తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఉపాధి హామీ పథకం కూలి పనుల వద్ద పార్లమెంటు ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆయన 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు వినూత్నమైన సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలు చేయడమే కాకుండా దేశంలో అనేక సంస్థలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ దేనిని చెప్పారు.కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణకు కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.బీఆర్ఎస్,బీజేపీ మోసపూరిత ప్రకటనలు,మాటలను నమ్మి ఇప్పటికే 10 ఏళ్లపాటు మోసపోయామని మరో సారి మోసపోయేందుకు ఎవరైనా సిద్ధమైతే ఆలోచించుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఈత బోధ చేశారు.ఈ కార్యక్రమములో నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్,రెగుంట గంగాధర్ ముటాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ యాదవ్, అమరగొండ రవీందర్ గౌడ్,గిరిగంటి అశోక్, బి.రాజు, నలూరు సాయన్న, గణేష్, పీ.వెంకటి, మణికార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/మల్లాపూర్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల గురించి పోరాడుతూ ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి జీవన్ రెడ్డి అని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా జీవన్ రెడ్డి నిలుస్తారని ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. జీవన్ రెడ్డి ఎన్నికైన తదుపరి మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సంతోషదాయకమని అన్నారు. ప్రస్తుత ఎంపిగా ఉన్న ధర్మపురి అరవింద్ సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని గతంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మరణిస్తే, వారి కుటుంబ సభ్యులను పరామర్శించలేదని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచిందని, ఇలాంటి ప్రభుత్వాలకు పార్లమెంట్ ఎన్నికల్లో స్వస్తి పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సదానంద చారి, మల్లయ్య, ఆనంద్ గౌడ్, నర్సారెడ్డి, సత్యనారాయణ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నేత కార్మికుల ఆత్మహత్యలపై బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు శవ రాజకీయాలు




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : నేత కార్మికుల ఆత్మహత్యల పై బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు శవ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. సిరిసిల్లలో నేతన్నలకు టిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరంలో నాలుగు నెలలు మాత్రమే బతకమ్మ చీరల పని కల్పించారని మిగతా ఎనిమిది నెలలు కార్మికులు ఫస్తులు ఉన్నారని ఈ విషయం మరిచి కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాటన్ పాలిస్టర్ పరిశ్రమలు బంద్ చేసి కేవలం బతుకమ్మ చీరల బీములు నింపి ఇచ్చిన విషయం మరిచి కేటీఆర్ మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. గతంలో వేరే ఏ రాష్ట్రంలోనైనా ఏ ప్రభుత్వం వచ్చిన నేతన్నలకు పని కల్పించారని ఇక్కడ ఎందుకు పని కల్పించలేదని ప్రశ్నించారు. కాళీ ఖజానాతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప లాగా తయారు చేసింది మీరు కాదా అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ బాగుపడుతుందని అందరం కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని ఎవరి బతుకులు బాగుపడలేదని అన్నారు. శవ రాజకీయాల్లో చేయడం ఆపి నీ వంతు బాధ్యతగా నేతన్నలను ఆదుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఈ సమావేశంలో చేనేత సెల్ విభాగం అధ్యక్షులు గోనె ఎల్లప్ప, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, నాయకులు వెంకటరమణ, మహేందర్‌రెడ్డి, కాంత్ పాల్గొన్నారు.

## గుడిసె దగ్ధం..20 వేల నగదు, నిత్యావసర వస్తువులు మాడి మసి..





ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో పూరిగుడిసె దగ్ధమైంది. కమాన్ పూర్ గ్రామపంచాయతీ లోని బాపూజీ నగర్ పరిధి లో గల కామెర లక్ష్మయ్య కు చెందిన పూరిగుడిసె శుక్రవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు తెలుస్తోంది. నిరుపేద అయిన లక్ష్మయ్య ఇంట్లో ఒకేసారి మంటలు లేవడంతో లక్ష్మయ్య అరవడంతో చుట్టు పక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన సరైన సమయంలో నీరు అందక మంటలు వ్యాపించాయి అందులో ఉన్న 20వేల నగదు తో పాటు నిత్యావసర వస్తువులు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. కాగా సంఘటన స్థలానికి తహసిల్దార్ ఆరిఫోద్దీ న్ చేరుకొని పరిస్థితిని పరిశీలించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి నుండి ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పారు. మండల గిరిదావరి సముధాని పంచనామా చేసి తహసిల్దార్ హారిఫుద్దీన్ కు సమర్పించారు. నిరుపేద అయిన కామెర లక్ష్మయ్య ను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెట్రోల్ పంపును ప్రారంభించిన జిల్లా సహకార అధికారి శ్రీమాలు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సుల్తానాబాద్ మండలం చిన్నకలువల ఆధ్వర్యంలో దేవునిపల్లి గ్రామంలో కన్స్యూమర్ నుండి రిటైల్ అవుట్లెట్ పెట్రోల్ పంపు శుక్రవారం జిల్లా సహకార అధికారి శ్రీ మాల , కేడీసిసి బ్యాంక్ సీఈవో ఎన్ సత్యనారాయణరావు లు కలసి పునః ప్రారంభోత్సవం చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పెట్రోల్ పంపు సహకార సంఘమునకు ఆర్థికంగా మనుగడ సాధించడం యే కాక, మంచి నాణ్యమైన డీజిల్ పెట్రోల్ సరసమైన ధరలకు సకాలంలో అందించుటకు దోహదపడునని, తద్వారా సంఘమునకు మంచి పేరు చేకూరుతుందన్నారు... ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, సూపర్వైజర్ సాగర్ రెడ్డి, కేడీసిసి బ్యాంక్ అధికారులు హనుమంతరావు, సత్యనారాయణ రావు పిడిసి సెల్ అధికారి, ఆకాష్ ఇండియన్ ఐటిసి సేల్స్ మేనేజర్ ,నితిన్ పెద్దపల్లి కేడీసీసీ బ్యాంక్ మేనేజర్, వెంకటేశ్వర్లు సహకార శాఖ అధికారుల తో పాటు, వల్ల కొండ రమేష్ సీఈవో , బి.సంతోష్ సీఈఓ , సంఘ సిబ్బంది , పరశురాములు వినోద్,శివ రామకృష్ణ,పెట్రోల్ పంప్ సిబ్బంది నిలం సంపత్,, అంజి, ఓదెలు , శ్రీనివాస్ ,తో పాటు రైతు సోదరులు కష్టమర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి వంశీ గెలుపుకు కృషి



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ జిల్లా ఆనంద్ కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ, మండల ఎన్ ఎస్ యూ ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ జిల్లా ఆనంద్ హాజరయ్యారు. విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడూ ఎన్ ఎస్ యూ ఐ పోరాడుతుందని, యువత రాజకీయాల్లోకి రావాలని రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు ఎన్ ఎస్ యూ ఐ తొలి మెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, పెనుకొండ ప్రణయ్, ఈగ ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యమ అనిల్ కుమార్, సాయి కుమార్ జిల్లా సెక్రటరీ మదాసి శ్రవణ్ రాజ్ మరియు పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు.